Dt- 10/12/09

శ్రీయుత గౌరవనీయులైన చైర్మన్ గారికి
(పుష్పగిరి విట్రియో రెటినా ఇనిస్టిట్యూట్
సికింద్రాబాద్) గారికి నమస్కారములు.

నా పేరు నిశాంత్ కెడ్డిపేట 2PHS లో 10 వ తరగతి చదువుచున్నాను. నాకు పుట్టినప్పటి నుండి నా కన్నుకు ఇబ్బంది ఉంది ఎన్నో హాస్పటల్స్ కు వెళ్ళినాము. అందరు కూడ మమల్ని విగతాళి చేసేవారు. ఆ పిల్లను చూడండి. ఆ కన్ను, ఆ మొఖం ఎలా ఉందో అంటూ దూరంగా ఉంచేవారు. క్లాసులో పిల్లలు కూడ కలసి ఉండేవారు కాదు. చిన్న పిల్లలు దగ్గరికి వచ్చేవారు కాదు. భయపడేవారు. మా కుటుంబ పరిస్థితి కూడ బాగా లేదు. ఏ దవాఖానా కు వెళ్ళినా మేము ఏమి చేయలేము, వెళ్ళమనేవారు. ఏ సహాయం అందేది కాదు. నాకు, నా వాళ్ళకు చాల బాధ వేసేది. మానసికంగా క్రుంగి పోయాను. 22/11/09 రామారెడ్డి 2PHS (Boys) లో పుష్పగిరి దవాఖానా వారి చే ఉచిత కంటి శిభిరం నిర్వహిస్తున్నారని మా సార్ శర్మ గారి ద్వారా తెలిసింది. వారు కరుణాకర్ సార్ తో మాట్లాడి మా స్కూల్ పిల్లలకు శిభిరం ఏర్పాటు చేసినారు. కరుణాకర్ సార్ మా అందరికి కంటి వ్యాధులు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపి కొంత మంది పిల్లలను గుర్తించి మళ్ళీ రామారెడ్డి శిభిరంలో పరీక్షించి సికింద్రాబాద్ కు తీసుకొని వచ్చి నా కొరకు చాలా కష్టపడ్డారు. మా నాన్నను పిలిపించి శర్మ సార్ తో మాట్లాడి నాకు ఆపరేషన్ కొరకు ఏర్పాటు చేసినారు. ఉచితంగా నాకు ఆపరేషన్ చేస్తున్నందులకు నాకు చాల సంతోషం కలిగింది. నేను, మా కుటుంబం ఎల్లప్పుడు మీకు ఋణపడి ఉంటాము. నేను ఎప్పటికీ మర్చిపోలేను.

ధన్యవాదములు

ఇట్లు
M. నిశాంత్
M. నిశాంత్
(D/o. నర్సింలు)
గు॥ కెడ్డిపేట, మాలమపేట్
నిజామాబాద్ -
9948728439